విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

గురువారం 26 డిసెంబర్ 2024 8 పేజీలు epaper.visalaandhra.com

నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

- భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- ముస్తాబయిన ఒంగోలు
- సభకు హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర నాయకులు
- జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, కార్మికు వర్గానికి అండగా, రైతాంగ పోరాటాలలో ముందుండి పోరాటాలు, భూ పోరాటాలతో లక్షలాదిమంది పేదలకు భూములు పంపిణీ, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం , దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఒంగోలులో మల్లయ్యలింగం భవనం ఎర్రతోరణాలతో, ఎర్రని విద్యుత్ కాంతులతో ముస్తాబు. అదేవిధంగా భారీ ప్రదర్శనకు ఎర్రజెండాలు సిద్ధం చేశారు.

విశాలాంధ్ర-ఒంగోలు : పేదలకు అండగా నిలిచిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభసభ ఒంగోలులో నేడు గురువారం జరగనుంది. అందులో భాగంగా సీపీఐ జిల్లా కార్యాలయం మల్లయ్యలింగం భవనం ఎర్రతోరణాలతో, ఎర్రని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. గురువారం జరిగే ప్రదర్శన కోసం కార్యకర్తలు ఎర్రజెండాలను సిద్ధం చేయటమే కాకుండా నగరంలోని పలు ప్రాంతాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, కార్మికుల వర్గానికి అండగా నిలిచి, రైతాంగ పోరాటాలలో ముందు నిలిచి పోరాటాలు చేసి, భూ పోరాటాల ద్వారా లక్షలాదిమంది పేదలకు భూములు అప్పగించి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించి, దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడి సాధిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26న ఒంగోలులో అద్దంకి బస్టాండ్ నుంచి సివిఎన్ రీడింగ్ రూమ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర నాయకులు పి జే చంద్రశేఖర్రావు, సీపీఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 26 తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు అభ్యుదయవాదులు, విద్యావంతులు, సీపీఐ అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

శ్రీ వశిష్ట వెలాసిటీ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక మగమూర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వశిష్ట వెలాసిటీ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ నూతన భవనాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలలో వశిష్ట మెరుగైన మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. తక్కువ ఫీజులతో, నాణ్యమైన విద్యను అందించి మంచి డాక్టర్లను తయారు చేసేందుకు అకాడమీ కృషి చేయాలని కోరారు. అకాడమీ డైరెక్టర్ నిమ్మల శ్రీకాంత్ మాట్లాడుతూ ఒంగోలులో గత నాలుగు సంవత్సరాలుగా అత్యద్భుత మార్కులతో ఎంబీబీఎస్ సీట్లను సాధిస్తున్న ఏకైక ఐఐటి మరియు నీట్ అకాడమీ వశిష్ట అన్నారు. తమ క్యాంపస్లో బాల బాలికలకు వేరువేరు వసతి గృహాలు ఉన్నాయన్నారు. అధ్యాపకుల పర్యవేక్షణతో క్రమశిక్షత కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు. అకాడమీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకు, ఎంపీ బాగుంట శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

జిల్లావ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు చర్చిలకు తరలివచ్చారు. చర్చిలో పిల్లాపాపలతో విశ్వాసులు తరలివచ్చి ప్రత్యేక గీతాలు ఆలపించి ప్రార్థనలు చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సౌఖ్యంగా జీవించాలని ఏసుక్రీస్తును ప్రార్థించారు. క్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని క్రీస్తు బోధనలో ప్రేమ కరుణ దయ క్షమాగుణం కలిగి సోదరు ప్రేమను పంచాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో చర్చిలన్నింటినీ అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అందంగా చర్చిలు అలంకరించారు. పలు చర్చిలో అర్ధరాత్రి నుంచే పెద్దఎత్తున క్రైస్తవులు.. ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేకులను కట్ చేశారు. ఎల్ఈడీ దీపాలతో చర్చి పరిసర ప్రాంతాలు అలరిస్తున్నాయి. సమాజంలో శాంతి, సహనంతో ప్రజలందరూ జీవించాలని దైవ సేవకులు బోధించారు.మనిషి సమృద్ధిగా జీవించడానికి ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని సందేశాన్ని అందించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ప్రజలు కుటుంబ సమేతంగా ప్రజలు పాల్గొన్నారు. క్రీస్తు జననానికి సంబంధించిన వృత్తాంతాన్ని, పశువుల పాక.. క్రిస్మస్ ట్రీలు, చర్చిలో విశేషాలంకరణలతో శోభాయమానంగా అలరించాయి. ప్రభు ఆశీస్సులతో ప్రపంచం సుఖ శాంతులతో ఉండాలని పరిశుద్ధ గ్రంథం బోధకులు ఆకాంక్షించారు.

-విశాలాంధ్ర - బాపట్ల జిల్లా బ్యూరో

నగలు దొంగ అరెస్టు

- రూ.12,50,000 సొత్తు రికవరీ
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : పగటి పూట ఇంటిలో ఎవరూలేని సమయంలో దొంగతనాలు చేసే మహిళా దొంగను కనిగిరి పోలీసులు అరెస్టు చేశారు. మహిళా దొంగ నుండి రూ.12లక్షల 50వేల విలువైన బంగారు నగలను, సొత్తును పోలీసులు స్వాదీన పరుచుకున్నారు. ఒంగోలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు తాలుకు వివరాలను జిల్లా ఎస్పీ దామోదర్ మీడియాకు వివరించారు. ఎస్పీ చెప్పిన వివరాల మేరకు కనిగిరి టౌన్‌లోని పాత కూచపూడి పల్లిలో నివాసముంటున్న బత్తుల వెంకట రమణకు చెందిన బంగారు నగలు పోయినట్లు 2023 నవంబర్ 4న దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసుల దర్యాప్తులో తన సమీప బంధువే దొంగతనం చేసినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పామూరు గ్రామంలో నివసించుచున్న వేముల అఖిల మరియు కనిగిరి టౌన్, పాతకూచిపూడి పల్లికి చెందిన ఫిర్యాది బత్తుల వెంకట రమణ ఇరువురు బంధువులు అయినట్లు, అఖిల అనే ఆమె వెంకట రమణ ఇంటికి తరచు వెలుచూ ఉండేది, అప్పుడు అఖిల వెంకట రమణ ఇంట్లో వస్తువులు, డబ్బులు, బంగారు వస్తువులు పెట్టె స్థలం, బీరువా తాళాలు పెట్టె చోటు గమనించి బంగారు నగలపై వ్యామోహం పెంచుకొని వాటిని దొంగిలించుకోవాలని నిర్ణయించుకొని, 2023నవంబర్ 4 న ఉదయం ఫిర్యాది కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ముద్దాయి ఫిర్యాది ఇంట్లోనికి వెళ్ళే క్రమంలో మెట్ల కింద ఉన్న ఇంటి తాళాలు తీసుకొని ఇంటి తాళాలు తీసి ఇంట్లోకి ప్రవేశించి తదుపరి డ్రెస్సింగ్ టేబుల్‌లో వున్నా బీరువా తాళాలు తీసుకొని బీరువాను తెరిచి అందులో ఫిర్యాది దాచుకున్న పైన తెలిపిన బంగారు వస్తువులు షుమారు 25 సవర్లు వాటి విలువ షుమారు 12,50,000 గలవి దొంగిలించిందని ఎస్పీ తెలిపారు. కనిగిరి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి ముద్దాయికి సంబంధించిన వివరాలు తెలుసుకుని, ముద్దాయి డబ్బులు ఆవసరం అయినందున సదరు దొంగిలించిన బంగారు ఆభరణాలను అమ్ముకొనుటకు ఒంగోలు వెళుచుండగా సదరు విషయం తెలుసుకుని పోలీసులు ముద్దాయిని కనిగిరి టౌన్ లోని ఆర్టీసి డిపో వద్ద 2024 డిశంబర్ 25న అరెస్ట్ చేసి ఆమె ఫిర్యాది ఇంట్లో దొంగిలించిన బంగారు ఆభరణాలు మొత్తం రికవరీ చేయటం జరిగింది. పోలీసులు ముద్దాయి నుండి బంగారు చైనులు-6,బంగారు కమ్మలు 3 జతలు, బంగారు ఉంగరాలు-7,బంగారు బ్రాస్లెట్-1, బంగారు నెక్లెస్-1,బంగారు పాపిడి బిళ్ళ-1,నల్లపూసల దండ-1,బంగారు మాటిలు 2 జతలు 25 సవర్లు బంగారం రికవరీ చేశారు. వీటివిలువ మొత్తం రూ.12లక్షల 50 వేలు ఉంటున్నట్లు అంచనా వేశారు. ఈసందర్భంగా కేసు ఛేధనలో ప్రతిభ కనపరిచన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

లలితమ్మ మృతికి నేతల నివాళి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాలిచర్ల పంచాయతీకి చెందిన ఇల్లూరి రంగయ్య మృతి విషయం తెలుసుకొని బుధవారం కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని రంగయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలానే అదే గ్రామంలో చెందిన ఎస్సీ కాలనీకి చెందిన కత్తి లలితమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ నాయకులు కస్తాల బాలాజీ, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి, గ్రామ సర్పంచ్ కత్తి మరియబాబు, మల్లెల తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, అట్లా ఏడుకొండలు,నగరకంటి పెద్దన్న, గంగిరెడ్డి నర్సారెడ్డి, గట్లా తిరుపతయ్య, కామనబోయిన పిచ్చయ్య, కత్తి లాజర్, కత్తి అసూర, కత్తి పిచ్చయ్య, కత్తి జాఘువ, సాలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని కట్టావారి పాలెం గ్రామంలో స్థానిక మన ఊరి ఆరోగ్య వికాసం సంస్థ ఆధ్వర్యం లో అనాధలకు బుధవా రం దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్ల పంపిణీకి కట్టావారిపాలెం గ్రామ వాస్తవ్యుడు చింతల వెంకయ్య కుమారుడు వెంకట అఖిల్ ఆర్థిక సహాయం చేశారు. మన ఊరి వికాసం వ్యవస్థాపకులు, ఎన్.ఆర్.ఐ ధర్మవరపు ప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు. తదనంతరం గత రెండు దశాబ్దాలుగ గ్రామంలో జరుగుతున్న సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ధర్మవరపు ప్రసాదును స్తానిక కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కట్టా రవికుమార్, ప్రధాన కార్యదర్శి వీరమోసు మస్తానరావు, కార్యకర్తలు ధర్మవరపు అజయ్,కట్టా రాము, మామిళ్ళపల్లి అక్కారావు,బెజవాడ బుజ్జి, బొడ్డపాటి నరసిహారావు, బక్కముంతల వెంకటరావు, కుంచాల వెంకటరావు, గూడూరు శ్రీను, రావులపల్లి కోటేశ్వరరావు, ఆరికట్ల రాఘువులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పాలగుళ్ల మల్లికార్జున రెడ్డి కుమార్తె పాలగుళ్ల త్రివేణి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీను, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, కదిరి పార్ధసారథి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, సర్పంచ్ ముత్యాల నారాయణ రెడ్డి,దుగ్గిరెడ్డి జై రెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, చోడ రవి, సర్పంచ్ బొట్లా చిరంజీవి, పులిమి ఆదినారాయణ, మేకల బాలు, బసివి శేఖర్, సీహెచ్ రాధాకృష్ణ రెడ్డి, ఇర్ల బాలయ్య, సిద్ధి రమణారెడ్డి,వై ప్రవీణ్, ఆంజనేయులు రెడ్డి, బొర్రాజు రమణయ్య, పులి మాల్యాద్రి, బక్క భాగ్యరాజ్, దేవదానం, జోసెఫ్, బాబు,ప్రవీణ్ కుమార్ సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, పల్నాటి భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రివేణికి ఆశీర్వచనాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి కుమార్తె త్రివేణి వివాహం సందర్భంగా బుధవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి కలిసి ఉప్పలపాడులోని మల్లికార్జునరెడ్డి నివాస గృహానికి వెళ్లి కాబోయే వధువు త్రివేణిని ఆశీర్వదించారు.

మానవాళి పాప పరిహారానికి క్రీస్తు జననం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సర్వ మానవాళి పాప పరిహారం కోసం యేసుక్రీస్తు మానవ రూపంలో జన్మించాడని సర్వశక్తి ప్రార్థనామందిరం ఫాస్టర్ వి మాణిక్యరావు అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువులోని బాప్టిస్ట్ చర్చి, సిడబ్ల్యుపిసి, హోసన్నా మందిరం, క్రిస్టియన్ అసెంబ్లీ మంది రంతో పాటు, మాండలంలోని అన్ని చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో ఫాస్టర్లు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. మాణిక్యరావు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, త్యాగం ఇతరులపై చూపాలన్నారు. కేకు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వృద్ధులు, వితంతువులకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

పారా వారి నిశ్చితార్థ వేడుకలో బొల్లా

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని వగ్గం పల్లె పంచాయతీ కొండారెడ్డిపల్లి గ్రామంలో పారా వెంకటేశ్వర్లు కుమార్తె నిశ్చితార్థం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టీడీపీ నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ ఎంపీటీసీ బొల్లా నరసింహా రావు దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప్పు గల సురేష్, పోక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జరభద్రం

విశాలాంధ్ర-పిసిపల్లి : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగిఉండాలని పిసిపల్లి ఎస్సై జి కోటయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం అపరిచిత వ్యక్తులకు స్నేహితులకు బంధువులకు, చెప్పకూడదని దీనివల్ల అనేక కష్టనష్టాలు వచ్చే అవకాశం ఉందని ఫోన్ నెంబర్ పిన్‌నెంబర్ ఏటీఎం పాస్‌వర్డ్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ మెయిల్ ఐడీ పాస్‌వర్డ్ వంటి వాటిని సెల్‌ఫోన్ ఫేస్‌బుక్‌లలో పెట్టకూడదని సెల్‌ఫోన్‌లో మన వ్యక్తగత సమాచారం అసలు నమోదు చేసుకోవద్దని ఫేస్‌బుక్ ట్విట్టర్ ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిల్లో ఫోన్ నెంబర్ నమోదు చేయాల్సిన అవసరం లేదన్నారు. దీనివల్ల అపరిచిత వ్యక్తులకు మన ఫోన్ నెంబర్ తెలియడం వల్ల ఇతరులకు మన వ్యక్తిగత వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది నందున మన గురించిన వివరాలను సైబర్ నేరగాళ్లు తెలుసుకునే అవకాశం ఉంటుంది. సైబర్ నేరాలను అదుపు చేసేందుకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటుంది. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలను అదుపు చేసేందుకు అప్పటికే చర్యలు చేపట్టారు. సైబర్ నేరాలకు పాల్పడే వారికి చెక్ పెట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి డయల్‌కు 9121102213 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీ సులు తెలిపారు. బ్యాంక్ నుంచి ఎవరూ ఓటీపీ అడగరని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే సైబర్ నేరగాళ్ల బారినుంచి బయటపడొచ్చున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండలంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాప్టిస్ట్ సంఘ కాపరి రెవరెండ్ పాస్టర్ ముండ్ల కృపాకర్ క్రిస్మస్ పర్వదినము పురస్కరించుకొని దైవ సందేశాన్ని అందించారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, పాపుల రక్షణ కోసం, శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసు మాన వాళి కోసం రక్తం చిందించారని పాస్టర్ కృపాకర్ తెలియజేశారు. పెద్ద దోర్నాల మండలం క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆశయాలను వ్యాప్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. పెద్దదోర్నాల్లోని రోమన్ క్యాథలిక్ చర్చ్, లూథరన్ చర్చ్, లివింగ్ ఇవాంజెలికల్ ఫెలోషిప్, సీయోను ప్రార్థన మందిరం, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, తదితర చర్చిలలో క్రైస్తవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

బీజేపీ మనువాద విధానాలపై పోరాడండి

97వ మనుస్మృతి దహన దినోత్సవంలో దళిత నేత నీలం నాగేంద్రరావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : మనుషుల్ని కులాన్ని బట్టి గౌరవించే మనువాద పోకడలను అవలంబిస్తున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ విధానాలపై పోరాడాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళిత బహుజనులకు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలు పట్టణంలోని హెచ్.సి.ఎం కాలేజీ ఎదురుగున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో 97వ మనుస్మృతి దహన సంస్కారాలు జరిగాయి. నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో అంటరానితనం, కుల వివక్ష, పౌర హక్కుల నిరాకరణకు నిరసనగా వేలాది మంది ప్రజల సమక్షంలో అంబేద్కర్ మనుస్మృతిని తగలబెట్టారన్నారు. అప్పటి నుండి మను స్మృతిని దళితులు డిసెంబర్ 25న ఆనవాయితీగా తగలబె డుతున్నారన్నారు. 1927 నుండి 2024 వరకూ మధ్య 97 ఏళ్ళ కాలం గడిచినా, దేశంలో దళితులకు గౌరవ, మర్యా దలు, అవకాశాలు వంటి అంశాలలో చెప్పుకోదగిన మార్పేమీ రాలేదన్నారు. దళితులకు అంబేద్కర్ ఇచ్చిన ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితి ఉండటంతో, అగ్రకుల/అగ్రవర్ణ ప్రభుత్వాలు దళితులకు కొన్ని సౌకర్యాలను మాత్రమే కల్పిస్తున్నాయన్నారు. అంటరానితనం మొఖం మారిందని, వివక్ష తీరు మారిందని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక దోపిడీ పెరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు 10 ఏళ్ళపాటు రిజర్వేషన్లు అమలు చేస్తే, సమాజంలో అసమానతలు తొలుగుతాయని భావించారని, అయితే రిజర్వేషన్లు మరో వందేళ్ళు కొనసాగినా, సామాజిక అంతరాలు, ఆర్థికపరమైన వ్యత్యాసాల్లో మార్పు రాదన్నారు. ఇందుకు కారణం అగ్రకులాల ఎదుగుదలే అజెండాగా పాలక ప్రభుత్వాలు పనిచేయటమేనన్నారు. రిజర్వేషన్ల అమలు మొదలైన 1950 లో ఉన్న అంతరాలే 2024లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేశారని, ప్రైవేటు సంస్థల్లో వివక్ష కొనసాగుతుందన్నారు. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ జరగటం లేదన్నారు. అగ్రకులాల దోపిడీ పెరిగిందని, దీన్ని ప్రశ్నించకుండా పాలకులు అణగారిన వర్గాల ప్రజలకు సమస్యల్ని సృష్టిస్తున్నారన్నారు. 69 ఏళ్ళపాటు రిజర్వేషన్ల శాతం 50 మించకూడదని మభ్యపెట్టి, ఆర్థికంగా వెనకబడ్డారనే పేరుతో అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లను కట్టబెట్టారన్నారు. కులగణనను జరపాల్సి వస్తుందని, దేశ జనాభాను సైతం లెక్కించకుండా వాయిదా వేశారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలలో విద్యావంతుల శాతం పెరగడం, వీరి ఆలోచనల్లో అంబేద్కరుకు ప్రాధాన్యత ఇవ్వటం మనువాదులకు నచ్చలేదన్నారు. అంబేద్కర్ వల్లే తాను ప్రధాని కాగలిగానని చెప్పుకుంటున్న మోదీ, అంబేద్కర్ అమిత్ షా అవమానిస్తే అమిత్ షానే సమర్థించారన్నారు. మనిషికి మర్యాద ఇచ్చిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని తొలగించి, కులాన్ని బట్టి మర్యాద ఇచ్చే మనుస్మృతిని మళ్లీ తీసుకు రావాలనే ఎన్డీఏ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని నీలం నాగేంద్రరావు దళిత బహుజనులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగ సంఘ నాయకుడు సుబ్రహ్మణ్యం, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి, దళిత నాయకులు దేవరపల్లి వెంకటరమణయ్య, ముత్తన పోతురాజు, కసుకుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎం.వి.ఎల్ నరసింహారావు జయంతి

విశాలాంధ్ర-చీమకుర్తి : లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో చీమకుర్తి ప్రసిద్ధిగాంచిన కంటి డాక్టర్ ఎం.వి.ఎల్ నరసింహారావు 140వ జయంతి వేడుకలను స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో అనేక సేవా కార్యక్రమా లతో నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి. జవహర్ మాట్లాడుతూ పేదలకు అందుబాటులో కంటి వైద్యం చేసి 'జ్యోతి ప్రదాత' బిరుదాంకితులు చీమకుర్తి గ్రామానికి మొట్టమొదటిగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి డాక్టర్ ఎం.వి.ఎల్ నరసింహారావుని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి. విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా డాక్టర్ ఎం.వి.ఎల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పారిశ్రామికువేత్త, లయన్స్ డిస్టిక్ చైర్ పర్సన్ చలువాది బదరీ నారాయణ, లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు నూనె హేమ సుందరం చేతుల మీదుగా ఇద్దరు మహిళలకు జీవనోపాధికి కుట్టు మిషన్లు, తోపుడుబండ్లు, లైన్స్ గొడుగులు పంపిణీ చేశారు. పేదలకు మహిళలకు వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యా సౌకర్యాల కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. రామతీర్థంలోని గోశాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సయాద్ రెహమాన్,లైన్స్ క్లబ్ డైరెక్టర్ చలపతి, రమేష్ గెలాక్సీ, అధ్యక్షుడు కొండవీటి ఏడుకొండలు, ట్రెజరర్ ఆలపాటి నరసింహారావు, మున్సిపల్ కౌన్సిలర్ పాడిపండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, తెల్లమేకల ఎల్లయ్య, పిన్నిక శ్రీనివాసరావు, యూటీఎఫ్ అధ్యక్షులు ఎస్కే అక్బర్, సెక్రటరీ చలువాది శ్రీనివాసరావు వి.వీరారెడ్డి,అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

విశాలాంధ్ర-గిద్దలూరు : స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో పట్టణములో రాచర్ల రోడ్‌లో ఉన్న మానసిక వికలాంగుల స్కూల్ నందు పిల్లల మధ్య వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ వాజ్‌పేయి మంచి పరిపాలనా దక్షుడు అని, మన ఆర్థిక వృద్ధిని ప్రపంచ స్థాయిలో ఎనిమిదవ స్థానములో నిలపడము జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల,అసెంబ్లీ ఎస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,

దోర్నాలలో....

టవిశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలును బుధవారం మండల కేంద్రమైన దోర్నాలలోని శివసదనం నందు బీజేపీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లా రెడ్డి, కిసాన్ మోర్చ అల్లురెడ్డి, ఓబీసీ మోర్చ శ్రీను, ఎస్సీ మోర్చ గాలెయ్య, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని అన్ని గ్రామా లలో క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ ముఖ్య ఉద్దేశాన్ని మందిరాల పాస్టర్లు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా క్రీస్తు మార్గంలో నడవాలని శాంతి, కరుణ, దయ, ప్రేమ కలిగి జీవించాలని అన్నారు. ఒకరిపట్ల ఒకరు సోదరభావంతో కలిగి క్రీస్తు మాదిరిగా జీవించడమే క్రిస్మస్ ఉద్దేశమని తెలియజేశారు. అనంతరం మహిళలకు చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి క్రీస్తు జననం గురించి ప్రత్యేక నాటకాలు ప్రదర్శించారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : క్రిస్మస్ అంటే క్రీస్తుని ఆరాధించడం అని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో ఆర్‌సిఎం చర్చి ఫాదర్ ఏ జాన్ అన్నారు. మంగళవారం అర్ధరాత్రి క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో ఫాదర్ సందేశం ఇస్తూ క్రిస్మస్ అంటే కొత్త బట్టలు ధరించడం , రుచికరమైన భోజనాలు భుజించటం, ఇంటిని అందంగా అలంకరించుకోవడం మాత్ర మే కాదని వీటితో పాటు స్వచ్ఛమైన హృదయంతో క్రీస్తుని పూజించటమని అన్నారు. క్రీస్తు పుట్టుక అనేది యదార్థ ఘటనని ఇందులో ఎలాంటి కల్పితాలు లేవన్నారు. ఏసు క్రీస్తు భూ లోకంలో మానవాళి పాప పరిహారార్థమై పశువుల పాకలో సాధారణమైన మానవునిగా జన్మించా రన్నారు. అనం తరం క్రిస్మస్ కేకుని కట్ చేసి కతోలికులకు మిఠాయిలు పంచిపెట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. కన్య స్త్రీలు అఖిల, పీటర్ ఫీలో, శిరీష ,చర్చి పెద్దలు, కతోలిక క్రైస్తవులు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొని శు భాకాంక్షలు తెలుపుకొని విజయవంతం చేశారు.

క్రిస్టియన్ పాలెంలో

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం క్రిస్టియన్ పాలెం నందు ఉన్న చర్చిలో 300 మంది పేద మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన మారం వెంకారెడ్డి. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు మారం వెంకారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ ప్రేమ దాతృత్వానికి చిహ్నమని ఈ క్రిస్మస్ రోజు పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందకరంగా ఉందని, అందరికీ ఆ దేవుని ఆశీస్సులు అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మారం యూత్ ఫోర్స్ అధ్యక్షులు బందారు శీను, పాటిబండ్ల కోటయ్య పాల్గొన్నారు.

ప్రేమ దాతృత్వానికి చిహ్నం క్రిస్మస్

చీమకుర్తి తన నివాసం లో చీమకుర్తి మండల, దర్శి,ప్రకాశం జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు అందించిన ప్రేమ, సహృదయం, దాతృత్వం,మొదలైన అంశాలు ప్రజలు ఆకట్టుకుంటాయని అందరూ ప్రేమ అభిమానాలతో ఉండాలని అన్నారు.

మండలంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పిసిపల్లి : మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ ముఖ్య ఉద్దేశాన్ని మందిరాల పాస్టర్లు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా క్రీస్తు మార్గంలో నడవాలని శాంతి, కరుణ, దయ, ప్రేమ కలిగి జీవించాలని అన్నారు. ఒకరిపట్ల ఒకరు సోదరభావంతో కలిగి క్రీస్తు మాదిరిగా జీవించడమే క్రిస్మస్ ఉద్దేశమని తెలియజేశారు. లోకంలోని ప్రజలు పాపం చేత పతనమైపోతున్న పరిస్థితుల్లో వారిని రక్షించుకునేందుకు ఏసుక్రీస్తు ఈ లోకంలో పాపుల రక్షకుడుగా జన్మించారని పాస్టర్లు బోధించారు కావున ఈర్ష ద్వేషం అసూయను వదిలి ప్రేమ శాంతి కలిగి జీవించాలని తెలియజేశారు. అనంతరం మహిళలకు చిన్నారులకు కొన్నిచోట్ల వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి క్రీస్తు జననం గురించి ప్రత్యేక నాటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండలాల్లోని అన్ని గ్రామాల పరిధిలోని క్రైస్తవ సోదరులు పాల్గొని పండుగను సుఖసంతోషాలతో జరుపుకున్నారు.

క్రీస్తు మన హృదయంలో జన్మించుటయే నిజమైన క్రిస్మస్

విశాలాంధ్ర-కురిచేడు : క్రీస్తు మన హృదయములో జన్మించుటయే నిజమైన క్రిస్మస్ అని కురిచేడు మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొట్లపాడు సీయోను ప్రార్థన మందిరం సంఘ కాపరి రెవరెండ్ షేక్ ఖాసిం అన్నారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ సందేశం బుధవారం అందించాడు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళిని సన్మార్గంలో నడిపించాలని తెలిపారు. మండలంలోని క్రైస్తవ సోదరులు తమ చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి మంగళవారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం మండలంలోని తెలుగు బాప్టిస్ట్ లూథరన్ రోమన్ కాదలిక్ మరియు వివిధ సంఘాలలో ఉదయం నుంచి చర్చిలలో క్రిస్మస్ ప్రార్థన నిర్వహించారు. నవంబర్ 25 నుంచి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి క్రిస్మస్ సందర్భంగా చిన్నారులతో ప్రత్యేకంగా క్రిస్మస్ నాటికలు నృత్య ప్రదర్శన నిర్వహించారు. క్రైస్తవ సోదరులు విరివిగా పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ఆరాధనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో గల షారోన్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కోల రవికుమార్, ఎదురు రాళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జి కిషోర్ కుమార్, అంబాపురం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ సిహెచ్ జోబ్, సిద్దవరం చర్చిలో పాస్టర్ రాజారావు, తువ్వపాడు బిలీవర్స్ చర్చిలో పాస్టర్ నాగ ప్రసాద్, నాగరాజ్ కుంట బాప్టిస్ట్, పెద్దరికట్ల ఆర్‌సిఎం సెర్చ్ చర్చిలో, ఫాదర్ గొట్ల గట్టు, చినమనబండం నాగంపల్లి, మునగపాడు తదితర గ్రామాల్లో ఆయా సంఘ పాస్టర్లు క్రీస్తు జననం, క్రీస్తు పుట్టుక ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా మహిళలు క్రీస్తు పుట్టుకని తెలియజేసే కీర్తనలు ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

27న పోరు బాట విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : టీడీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ 27న జరుగు పోరుబాటను విజయవంతం చేయాలని బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు పోరుబాట పోస్టర్‌ను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుంపా చెంచిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి మాజీ మంత్రి ఎస్ ఎన్ పాడు నియోజ కవర్గం ఇంచార్జ్ మెరుగు నాగార్జున పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ ఈ పోరుబాటను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ దుంపా యలమందరెడ్డి కో ఆప్షన్ నెంబర్ ఎస్ కె రంతుల్లా ఎస్సీ సెల్ నాయకులు దమ్మాల శ్రీను బీసీ నాయకులు కుంచాల నాగాంజనేయులు తన్నీరు మోహనరావు వల్లెపు శ్రీను కె సుబ్బారావు కొత్తపల్లి వెంకటసుబ్బయ్య నల్లగట్ల రామాంజనేయులు కుంచాల నాగరాజు రహీం యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు

హెల్మెట్ తప్పనిసరి : ఎస్సై

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రతి ఒక్క టూవీలర్ వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా కలిగివుండాలని స్థానిక ఎస్‌ఐ ఆర్ సుమన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్‌లో వాహనదారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఆర్ సుమన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టూవీలర్ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి లైసెన్సు, ఆర్‌సీ తప్పనిసరిగా ఉండాలని అదే విధంగా ఫోర్‌వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు. టూవీలర్ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించినా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు రక్షించుకోవచ్చని తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనంను నడిపి ప్రమాదం కొనితెచ్చుకొని మీ కుటుంబ సభ్యులకు శోకసముద్రం మిగిల్చవద్దని హితవుపలికారు. టూవీలర్ వాహనదారులకు ఈ చలానా విధించి వెంటనే ఈసేవలో చెల్లించిన తరువాతనే వాహనాలను విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు నేతల నివాళి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని బొమ్మలాపురం గ్రామానికి చెందిన గుమ్మ వెంకటేశ్వర్లు మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, బుధవారం దోర్నాల మండల నాయకులు, మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జున రెడ్డి, టిఎన్టీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మరియు టిడిపి నాయకులు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని ఓదార్చారు.

పేదలకు విస్తృత సేవలు చేస్తా : పాతూరి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : పేద ప్రజలకు విస్తృత సేవలు అందిస్తానని సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ అన్నారు. స్థానిక సేవ సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు బుధవారం పేదలకు అన్నదానం మందుల పంపిణీ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో హితోదిక సేవలను అందించి పేదల అభ్యు న్నతకు కృషి చేస్తానని తెలిపారు. ట్రస్టు ప్రతి నిధులను మొదట ఎన్నారై పాతూరి సంపత్‌ను ట్రస్టు ప్రతినిధులు మెమోంటో అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎన్నారై వేజెండ్ల పర్రిక జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ అన్నదాన వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్పం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకట రమణ వైస్ చైర్మన్ పావులూరి నారాయణ స్వామి చౌదరి, సెక్రెటరీ చివుకుల సుబ్బయ్య జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు షేక్ హసీనా బేగం ట్రస్ట్ సభ్యులు వెల్లంపల్లి రమేష్ కొప్పలు శ్రీనివాసరావు శీలం మల్లారెడ్డి సిహెచ్ చంద్రావతి సుధారాణి శివయ్య నాగేశ్వరరావు ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని నాగులపాలెం అంబేద్కర్ నగర్‌కు చెందిన దిడ్లా స్వామి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. వారి కుమారులు ఇరువురు ప్రవాసాంధ్రులు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దిడ్లా భూషణం, అలీసమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు దుప్పట్లును దిడ్లా స్వామి,మేరీ రోజ లీనా దంపతులు పంపిణీ చేశారు. గ్రామస్తులు స్వామి దంపతులకు అభినందనలు తెలిపారు. హైదరాబాదులో స్థిరపడినప్పటికీ జన్మభూమిపై ఉన్న మమకారంతో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దైవ సేవకులు చంద్రపాల్, గ్రామస్తులు దిడ్లా ఆశీర్వాదం,సుజాత,పులిపాటి రవి,గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీస్తు పుట్టుక ప్రపంచ మానవాళికి పండుగ

విశాలాంధ్ర-పర్చూరు: క్రీస్తు పుట్టుక ప్రపంచ మానవాళికి పెద్ద పండుగ అని దైవసేవకులు బోధించారు. బుధవారం మండలంలోని చర్చిలలో క్రీస్తు పుట్టుకను పురస్కరించుకొని క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దైవసేవకులు ప్రసంగిస్తూ మానవుల పాప క్షమాపణ కొరకు క్రీస్తు ఈలోకంలో జన్మించారని తెలిపారు. లోక రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడని, దేవుడైన యెహోవా తన పోలిక చొప్పున మనుష్య కుమారుని పంపారని తెలిపారు. పర్చూరులోని అంబేద్కర్ నగర్ చర్చిలో రెవ.పాస్టర్ జోసఫ్ కేరి, ఇందిరా కాలనీ చర్చిలో పాస్టర్ పూరిమిట్ల డేవిడ్‌రాజు, జాన్‌బాబు, నెహ్రూనగర్, లక్ష్మీపురం, అద్దంకి మాన్యంలలో ఉన్న చర్చిలలో ప్రార్ధనలు జరిగాయి. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మహిళను మోసంచేసి వివాహం చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర, కొల్లూరు : పోలీసు శాఖలో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నానని ఓ మహిళను మోసగించి వివాహం చేసుకున్న వ్యక్తిపై కొల్లూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ జి. ఏడుకొండలు తెలిపిన వివరాల మేరకు.. కృష్ణా జిల్లా నాగాయలంక మండలం గణపేశ్వరంకు చెందిన మేడిపల్లి వెంకటేశ్వరావు 2022లో తమ బంధువుల వివాహానికి వెళ్లిన మహిళకు పెళ్లి వేడుకల్లో తనను తాను ఆర్ఎస్ఐనని, తన పేరు మేడిపల్లి పృధ్వీరాజ్ చౌదరి అని పరిచయం చేసుకున్నాడు. వారిరువురి మధ్య పరిచయం పెరగడంతో ఈఏడాది ఆగస్టులో తాను ఆర్ఎస్ఐనని నమ్మించి ఆ మహిళను వివాహం చేసుకున్నాడు. వివాహం అయిన దగ్గర నుంచి అతని ప్రవర్తనలో మార్పును గమనించిన బాధితురాలు అతని గురించి తన బంధువులతో కలసి విచారించగా, అతను ఆర్ఎస్ఐ కాదని కారు డ్రైవర్‌గా పనిచేయడంతోపాటు, అతనికి గతంలోనే వివాహమై పిల్లలున్నట్లు గుర్తించారు. తనను మోసగించడంతోపాటు, తన సోదరి పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు సైతం తీసుకోవడంతో మోసపోయినట్లు గుర్తించి కొల్లూరు పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

క్రిస్మస్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని గ్రామాల్లో క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే చర్చిలలో క్రీస్తు పుట్టుక సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు పుట్టుకను గురించి సందేశాన్ని అందజేశారు.వేమూరులోని సాల్వేషన్ ఆర్మీ చర్చి,మండలంలోని బాప్టిస్ట్ లూథరన్ చర్చల్లో పాస్టర్లు ప్రత్యేక వాక్య సందేశాన్ని అందించి క్రిస్మస్ పర్వదిన వేడుక ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి చర్చిల్లో జరిగే ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు.

ఇతరులకు సాయం చేయటమే నిజమైన క్రిస్మస్

విశాలాంధ్ర - కర్లపాలెం : సమాజంలో ఉన్న నిరుపేదలకు సాయం చేయటం నిజమైన క్రిస్మస్ అని పెనుయేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ కాగిత డేవిడ్ తెలిపారు. మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం పెనుయేలు ప్రార్ధనా మందిరంలో ఘనంగా క్రిస్మస్ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల్లోని పేదలకు దుప్పట్లు,నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గోపాలరావు, సుబ్బారావు, వెంకటరావు, జాషువా, కార్యదర్శి కాగిత మోషే తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీలలో సత్తా చాటిన చిన్నారులు

విశాలాంధ్ర - బాపట్ల : ఇటీవల ఢిల్లీలోని ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ప్రపంచస్థాయి అబాకస్ పోటీలలో 30కిపైగా దేశాల నుంచి 7000 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో బాపట్ల,చీరాల నుంచి యూసి మాస్ సంస్థకు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొని ఆయా విభాగాలలో 3వ స్థానంలో నిలిచి ట్రోఫీలు సాధించారని,పోటీలో పాల్గొన్న 8 మంది విద్యార్థులు ట్రోఫీలు సాధించడం సంతోషంగా ఉంది అని యూసిమాస్ బాపట్ల డైరెక్టర్లు స్మైలీ,బొనిగల రాజేంద్రప్రసాద్‌లు తెలియజేశారు. పట్టణంలోని నారాయణ స్కూల్ రోడ్‌లోని యూసి మాస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని ప్రపంచ విజేతలుగా నిలిచిన చిన్నారులకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లలలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు.పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని,జీవితంలో

ఉన్నతశిఖరాలను అధిరోహించి తమని కష్టపడి చదివించిన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు.పిల్లలకు నిజాయితీగా ఉండడం నేర్పించాలి అని తల్లిదండ్రులను కోరారు.నిజాయితీగా ఉండటం అంటే ఏమిటో ఉదాహరణలతో తల్లిదండ్రులకు చిన్నారులకు వివరించారు. చిన్నారులను అభినందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కోర్స్ ఇన్స్ట్రక్టర్ సాహితీ, ప్రముఖ వ్యాపారవేత్త మదిరి భూషణ్ రావు,ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో భద్రత, భరోసా : నాగమణి

విశాలాంధ్ర - నిజాంపట్నం : టీడీపీ సభ్యత్వం నమోదుతో భద్రత, భరోసా లభిస్తుందని అందుచేత టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య సతీమణి, మాజీ ఎంపీపీ నర్రా నాగమణి కోరారు. బుధవారం నిజాంపట్నంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె నిర్వహించి సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీనేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం పంచాయతీ పరిధిలో టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందని తెలిపారు. కేవలం

రూ.100లు రుసుము చెల్లించి టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఈ నెల 30తో టీడీపీ సభ్యత్వం నమోదు ముగుస్తున్నందున టీడీపీ కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరు టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

యువకుడి మృతి

విశాలాంధ్ర- కొల్లూరు : ట్రాక్టర్ కొనివ్వడానికి తల్లిదండ్రులు నిరాకరించారన్న కారణంతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కొల్లూరు మండల పరిధిలోని సుగ్గునలంకలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సుగ్గునలంకకు చెందిన దూళిపూడి శ్రీనివాసరావు కుమారుడు మణికంఠ (21) తనకు ట్రాక్టర్ కొనివ్వాలని తల్లిదండ్రులను కోరాడు. వారు నిరాకరించడంతో ఈనెల 20న మద్యం మత్తులో తాను తాగుతున్న మద్యంలో పురుగుల మందు కలుపుకొని సేవించాడు. గమనించిన తల్లిదండ్రులు అతనిని విజయ వాడలోని ఓ ప్రవేటు వైద్యశాలలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు సోదరుడు అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు, వైద్యశాల నుంచి అందిన నివేదిక మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ జి. ఏడుకొండలు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పేకాట స్థావరంపై దాడులు చేసినట్లు నిజాంపట్నం ఎస్సై కె.తిరుపతిరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు మండలంలోని ఆముదాలపల్లి గ్రామ శివారులో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2420లు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో మండల పరిధిలో ఎవరైనా సరే కోడి పందాలు, పేకాటలు, బెట్టింగ్లు లాంటి ఇతర చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని,అట్టివారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తిరుపతిరావు హెచ్చరించారు.

క్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : క్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయ మని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గంలో నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని పలువురు పాస్టర్లు అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు పండుగ ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెంలోని సాల్వేషన్ ఆర్మీ దేవాలయములో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని పాస్టర్ సోమయ్య వాక్యము అందించారు.క్రిస్మస్ కేక్ పంచుకొని ఆనంద ఉత్సాహాలతో క్రిస్మస్ జరుపుకున్నారు.

కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

విశాలాంధ్ర-కూచిపూడి: నాట్య రాజధానైన కూచిపూడి కృష్ణాజిల్లాలోని నా నియోజకవర్గంలో ఉండటం, దానికినేను ప్రాతినిధ్యం వహించడం నాకెంతో గర్వకారణమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆయన బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ కూచిపూడి నాట్యభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని వెల్లడించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం సహకారంతో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీఈనెల 27 నుంచి 29వతేదీ వరకు నిర్వహించే కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల వేడుకలు విజయవంతానికి నిర్వహిస్తున్న సమిష్టి కృషి అభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలోతొలిరోజు సాంస్కృతిక ,పర్యాటక, సినిమాటో గ్రఫీశాఖ మంత్రి కందులదుర్గేష్, రెండవ రోజు మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముగింపు రోజు న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజులు పాల్గొంటారని వివరించా రు. దేశ విదేశాలలో ప్రాచుర్యం పొందిన కూచిపూడి నాట్యానికి చిహ్నంగా ఏర్పాటుచేసిన పతాకం అరుదైన సంఘటనగా పేర్కొంటూ దానికి 50 సంవత్సరాల ఉత్సవ వేడుకలు నిర్వహించడం ముదావహమని ఆనందాన్నివెల్లడించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహిస్తున్న ఈ వేడుకలు విజయవంతానికి సహకారం అందిస్తామని పేర్కొంటూ అహర్నిశలు పాటుపడుతున్న నిర్వాహకుల బృందంను అభినందించారు. కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల ద్వారా కూచిపూడి సంస్కృతి సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంగా నిర్వహిస్తున్నఈ కార్యక్రమంలో పాల్గొనటానికి భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచే కాకుండా అమెరికా, రష్యా, జర్మనీ, జపాన్, రష్యా తదితర ప్రాంతాల నుంచి వస్తున్న కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముగింపు రోజున రెండువేల మంది కళాకారులతో నిర్వహించే బృందనాట్యం కూచిపూడి చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకొని సువర్ణాలతో లిఖించుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్.వేదాంతం వెంకట నాగ చలపతిరావు, నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంచికచర్లలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం, రోశయ్య గారి బట్టల దుకాణం 58 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. నంది గామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం వద్ద బుధవారం జరిగిన వైద్య శిబిరాన్ని రోశయ్య గారి బట్టల దుకాణం యజమాని మండల సుధాకర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి పైగా వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. .నిర్వాహకులు మండల సుధాకర్ ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి రోగులకు ఎందరి కో వైద్య సేవలు అందించారు.

మాధవేంద్రరావుని పరామర్శించిన ఉల్లి కృష్ణ

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావును ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఉల్లి కృష్ణ, నాయకులు పరామర్శించారు. మాధవేంద్రరావు మాతృమూర్తి భోగేశ్వరమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు బుధవారం చల్లపల్లిలోని ఆమె స్వగృహానికి వచ్చి మాధవేంద్రరావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భోగేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణా జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమ ప్రకాష్, చల్లపల్లి అధ్యక్షులు తోట సుధాకర్లు పాల్గొన్నారు.

వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలి

-ముడా చైర్మన్ మట్టా ప్రసాద్

విశాలాంధ్ర - గుడివాడ : వాజ్‌పేయి జీవితాన్ని ప్రతి ఒక్కరు, ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ధనియాలపేటలోని ప్రణావశ్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల వెంకటేశ్వరరావు అధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వందవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పాలకులు అయన గుర్తు పెట్టుకుని పాలన సాగించాలన్నారు. ప్రధానిగా ఉన్న, ప్రతిపక్షంలో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గౌరవించే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నరన్నారు. తొలుత మొక్కలను నాటి, ప్రణావశ్రమంలోని ఛత్రలయ విద్యార్థులకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ దావులూరి సురేంద్ర, పట్టణంలోని వివిధ స్వచంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

లద్దెపురుగు నివారణపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి: 2024-25 సంవత్సరంలో రబీ సీజన్ లో సాగవుతున్న మినుము పైరుకు పొగాకు లద్దపురుగు తీవ్రత అధికంగా ఉండి పైరుకు నష్టం జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త (శాస్త్రవేత్త) డాక్టర్ డి సుధారాణి పేర్కొన్నారు. మొవ్వ మండలం కాజ కాదగ్రామంలో బాపట్ల వ్యవసాయ విశ్వవిద్యాలయ బీఎస్సీ నాలుగో సంవత్సరం విద్యార్థులు జి.బృహతి, లక్ష్మీ శ్రీజ, నిహారిక, మానస, నాగ జయశ్రీల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ (రావే) కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా కేంద్రంలో అపరాల సాగు-యాజమాన్యం పద్ధతులు పై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనిపలుసూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు డెమో తరగతులు నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ బి నవీన్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కే రేవతి, డి కృష్ణవేణి, సచివాలయ వ్యవసాయ సహాయకులు షేక్ హుస్సేన్, అభ్యుదయ రైతు పేకేటిసీతారామిరెడ్డితోపాటు పలు రైతులు పాల్గొన్నారు.

వరి రైతులు ఆందోళన

విశాలాంధ్ర-కూచిపూడి: గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న 15 మిల్లీ మీటర్లకుపైగా కురిసినవర్షపు జల్లులకు కోత కోసి పనలపై ఉన్న రైతుల పరిస్థితి ఆందోళనగా మారింది. బుధవారం కూడా ఉదయం నుంచి జల్లులు పడుతుండటంతో కోత కోసే సమయానికి గింజ రాలిపోయే స్థితికి చేరుకున్న పైరు ఇటీవల సంభవించిన వాతావరణంలో మార్పులతో పాటు కురుస్తున్నజల్లులకు కంకులుపై ఉన్న ధాన్యం మరింత రాలిపోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ జల్లులు మినుము పైరకు ఎంతో లాభదాయకమని వ్యవసాయ అధికారులు స్పష్టం చేశారు.

పేషెంట్స్ మా మతం, దైవం

విశాలాంధ్ర-మచిలీపట్నం: వచ్చిన పేషెంట్స్ మా మతం, మా దైవమని జిల్లా సర్వేజనా ఆసుపత్రి సూపరిండెంట్ డి ఆశాలత వెల్లడించారు. స్థానిక జిల్లా సర్వోజన ఆసుపత్రి వద్ద ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవం సంఘం రాష్ట్ర కార్యదర్శి, బ్యాంక్ ఎంప్లాయ్ అధ్యక్షుడు, బెల్లంకొండ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగి ంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం చేస్తున్న సమయంలో అనేకమైన ఇబ్బందులు ఒడు దుడుగులు ఉంటాయని వాటి యొక్క సమస్యలను పరిష్కరించు కునేందుకు ఉద్యోగులకు ఇటువంటి యూనియన్ ఉండడంవల్ల వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు. సమస్యలను యూనియన్ పరిష్కరించుకున్నారన్నారు యూనియన్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరరావు మాట్లాడుతూ మన తరపున ఉన్నత అధికారుల దృష్టికి మన సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు ఇ యూనియన్ ఒక నావలాగా ఉపయోగపడుతుందని, అలాగే నేటితో 71 పూర్తి చేసుకుని 72వ సంవత్సరంలోకి అడుగెడుతున్నందుకు చాలా ఆనందంగా ఉన్నదని ఆయన అన్నారు. ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ సమిష్టి కృషితోనే ఏదైనా సాధించగలమని అందుకు యూనియన్ అనేది చాలా అవసరం కాబట్టి ఆ నీడన మనం ఉండి మన హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు. తొలుత సిపిఐ పార్టీ దిమ్మకు నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్ వన్ రాణి కుమారి పూలమాలవేయిగా, ఏఐటీయూసీ దిమ్మకు నాగేశ్వరమ్మ, అనంతలక్ష్మి లు పూలమాలవేయిగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జెండా ను డాక్టర్ ఆశలత ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు ఉద్యోగులు అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్రాజు రాంబాబు, నర్సింగ్ గ్రేడ్ వన్ బేబీ రాణి ,బేబీ కుమారి, రత్నాకర్, మీనా కుమారి, సుభాన్ ,రెడ్డి , యూనియన్ నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమలకు పయనం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట నుంచి పలువురు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు బుధవారం సైకిళ్లపై శబరిమలకు తరలివెళ్లారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం విరుముడుల తో తమ సైకిళ్లు చేతబట్టి యాత్రకు బయలుదేరారు. స్థానిక అయ్యప్ప మండల జ్యోతిపీఠం ఆధ్వర్యంలో సాగిన ఈ యాత్రకు సంఘీభావంగా అయ్యప్ప మాలధారులు పాదయాత్రగా శివాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ మీదుగా సెయింట్‌థెరిస్సా పాఠశాల వరకు ఊరేగింపు నిర్వహించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర -పమిడిముక్కల: మండలంలో రెడ్డిపాలెం ఇందిరమ్మ కాలనీ ముదిరాజు పాలెం లో విద్యుత్ లైన్లు కి ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించు నిమిత్తం ఉదయం 7గంటలు నుంచి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించాలని ఎ.ఇ.శ్రీనివాసరావు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర - గుడివాడ : ఆర్‌టిసి బస్సు ఢీ కొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. 1టౌన్ ఎస్ఐ గౌతమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దొడ్డి జగన్‌మోహనరావు(54) బంటుమిల్లి రోడ్డు లోని శివాలయం పూజలు నిర్వహించుకుని బుధవారం ఉదయం వస్తుండగా, ఆర్టీసీ ఏపి 39జడ్0735 ఢీ కొన డంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ గౌతమ్ కుమార్ తెలిపారు. జగన్‌మోహనరావు కుమారుడు గిరిష్ ఫిర్యాదు మేరకు దర్యాప్తుచేసినట్లు తెలిపారు.

ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జన్మ దిన వేడుకలను స్థానిక బిజెపి కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్‌పేయి తన నిబద్ధతతో ప్రపంచ దేశాల ముందు దేశం గర్వించదగ్గ పాలన అందించారన్నారు. జిల్లా పధాన కార్యదర్శి అంగడాల సతీష్, పట్టాణా, నంది వాడ అధ్యక్షులు యర్రబోతు అర్జున్, వాసుపల్లి రాంప్రసాద్, జిల్లా నాయకులు సూరే గాంధీ, శనకాయల లీలాకుమారి, శంకరావు, మురళీ పాల్గొన్నారు.

తెలుగు వెలుగే మహాసభల లక్ష్యం

- విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు
- ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహణ
- యువతకు అధిక ప్రాధాన్యం
- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ: తెలుగు భాషకు వెలుగులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించ తలపెట్టినట్టు మాజీ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ (కేబీఎన్) కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఏ మాతృభాష అయినా మృత భాష కాకుండా ఉండాలంటే నేటి తరంపైనే ఆధారపడి ఉందన్నారు. అందుకే యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమర

జీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు 'ఈనాడు' సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు తెలి పారు. తెలుగు రాష్ట్రం, భాష కోసం జీవితాంతం కృషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్మరించుకునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను డిసెంబర్ 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ ప్రారంభిస్తారన్నారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరవుతున్నట్లు వెల్లడించారు. తెలుగు భాష, సాహిత్యాలను ఆధునికీకరించే లక్ష్యంతో ఈ మహాసభలు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా 'మార్పు' పేరుతో 500 పుటల ప్రత్యేక ప్రచురణను వెలువరించనున్నట్లు చెప్పారు. మహాసభల్లో భాగంగా రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై తెలుగు వెలుగుల సభలు, శాస్త్ర సాంకేతిక సదస్సు పత్రికా సంపాదకులు-సీనియర్ పాత్రికేయుల, ప్రసార రంగాల, మహిళా సదస్సు, సాంస్కృతిక రంగ, రాజకీయ ప్రతినిధుల, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సులు యువకవులతో సమ్మేళనం, శత జయంతి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన రచయితలు, కవులు, మాతృ భాషాభిమానులు పెద్దఎత్తున మహాసభల్లో పాల్గొంటారన్నారు. ఇప్పటి వరకు 1200 మంది ప్రతినిధులు, 300 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని, 100 మందికి పైగా అతిథులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఎస్ కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి (ఏవో) డాక్టర్ వంగల నారాయణరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

దివ్యబలి పూజ సమర్పణ

విశాలాంధ్ర -పెనమలూరు: కానూరు కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో క్రీస్తు జన్మదిన వేడుకలు విచారణ గురువులు ఫాదర్ చలివేంద్ర శౌరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దివ్య బలి పూజలో గంగూరు, సాలిపేట, పోరంకి, కామయ్యతోపు, కానూరు, వివిధ ప్రాంతాలనుంచి భక్తులకు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అతి పెద్దగా ఏర్పాటు చేసిన పశువుల పాక పదిహేను అడుగుల క్రిస్మస్ తాత అలంకరణలు అందరిని ఆకట్టుకున్నాయి. దివ్య బలి పూజలో పాల్గొన్న విశ్వాసులకు దివ్య ప్రసాదం అందించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఫాదర్ రత్నరాజు తనకు తాను తగ్గించుకొని మానవుడు దేవుని కుమారుడిగా పుట్టి శాంతి స్వరూపుడు యావత్ ప్రపంచం మొత్తం క్రిస్మస్ పండుగ సంతోషముగా జరుపుకుంటున్నారన్నారు. ఫాదర్ దేవదానం దివ్యబలి పూజను సమర్పించారు. విచారణ గురువులు ఫాదర్ చలివేంద్ర శౌరి చిన్నారి బాల యేసును ఆశ్వీరోదించి ప్రదర్శన తో పశువుల పాకలో ఏర్పాటుచేశారు. రాత్రి నుండి తెల్లవారి జాము వరకు భక్తికరమైన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాలనుంచి భక్తులు వెయ్యి మంది పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను సిటిసి సిస్టర్స్, ఉపదేశకులు, గాయక బృందం, మరియు దళ సభ్యులు, యూనిట్ లీడర్స్, క్యాటీకిజం టీచర్స్, యూత్ సభ్యులు సమర్థవంతంగా నిర్వహించారు. అందరికి కార్మెల్ మాత పుణ్యక్షేత్రం ఫాదర్ చలివేంద్ర శౌరి క్రీస్తు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికి ఫ్రూట్స్, కేకులు పంచిపెట్టారు.

ప్రసూన రామన్‌కు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రణవి మ్యూజికల్ అకాడమీ 6వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న చిత్ర గీతాల వారోత్సవంలో నాల్గో రోజు బుధవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జ్యోతిష్య రత్న ప్రసూన రామన్ కు ఘన సత్కారం జరిగింది. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు నేతృత్వంలో మేకప్ రాజు పర్య వేక్షించా రు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను అతి థులు ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు. అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి నాయకులు కిలారు దిలీప్, అడ్డూరి శ్రీరామ్ లు, డేవిడ్ రాజు, బివి వీరభద్రరావు, పరుచూరి విజయలక్ష్మి, తదితర పాల్గొన్నారు. సినీ సంగీత విభావరి శ్రోతలపై స్వరాల పూల జల్లును కురిపిస్తూ సాగింది.

జీవో 77ను రద్దు చేయాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ దాసరి నాగభూషణం భవన్ నందు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి. వలరాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వలరాజు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 3,580 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత పీజీ విద్యను దూరం చేసే జీఓ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, పిడిఎస్‌యు, వైఎస్ఆర్ఎస్‌యు, ఏఐఎస్ఎ, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి సాత్విక్, గుడివాడ అధ్యక్షుడు రెహమాన్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 27,28,29 తేదీల్లో జిల్లాలో రౌండ్‌టేబుల్ సమావేశాలు, ప్రెస్‌మీట్‌లను నిర్వహించాలని, డిసెంబర్ 30వ తేదీన విజయవాడలో అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షుడు జి వలరాజు తీర్మానించారు. ప్రభుత్వం నుండి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను విడుదల చేసేవరకు, జీఓ 77ను రద్దు చేసే వరకు పోరాటం సాగిస్తామని తెలిపారు.

మానవాళిని సత్యపథం వైపు నడిపించిదే ఏసుక్రీస్తు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని క్రిస్టియన్ పేట నందు క్రిస్టియన్ సోదరులు ఏర్పాటు చేసిన పశువుల పాకలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సంద్బంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రపంచంలో క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్టమస్ పండుగ అని,కరుణ,ప్రేమ,దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని అన్నారు.మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు అని తెలిపారు.అనంతరం తోట బజార్ నందు జనసేన పార్టీ నాయకులు సోమవరపు నాగమల్లేశ్వరరావు (అదితి బాబు) ఏర్పాటుచేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాకలపాటి డేవిడ్ రాజు, కొలగాని రాము, జనసేన నాయకులు ముత్యాల జార్జి, అల్లూరి భాస్కర రావు, చారుగుండ్ల కొండా, గోగిశెట్టి మహేశ్వరరావు, చిట్టిపోతుల సత్యనారాయణ, మాదాల వీరయ్య చౌదరి, నల్లపునేని వెంకట నారాయణ, ఆవాల భవానీ ప్రసాద్, సామినేని లక్ష్మి నారాయణ, రాంబాబు, చిన్ని కృష్ణ పాల్గొన్నారు.

కాపు ప్రతినిధుల సభకు ఎమ్మెల్యే మండలికి ఆహ్వానం

విశాలాంధ్ర-అవనిగడ్డ: కాప్స్ రాక్స్ కృష్ణాజిల్లా అడ్మిన్స్ టీమ్స్ ప్రతినిధులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ను కలిశారు. ఈనెల 29వ తేదీ ఆదివారం విజయవాడలో జరగబోయే కాపు ప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట రామ్ లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల టిడిపి, జనసేన పార్టీల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, జనసేన నాయకులు బచ్చు శ్రీహరి కాప్స్ రాక్స్ కృష్ణాజిల్లా అడ్మిన్ టీమ్స్ సభ్యులు పోలంకి రామారావు, పత్తి మహేష్, అవనిగడ్డ మండల కాప్స్ రాక్స్ అడ్మిన్స్ పరచూరి సురేష్, అర్జంకి ధనుంజయలతో పాటు పలువురు పాల్గొన్నారు.

భక్తి,శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : క్రీస్తు బోధనలు ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు దో హదపడతాయని, ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ తాతయ్య తెలిపారు.బుధవారం నాడు క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేటగ్రామం సాయిబాబా గుడి క్రాస్ రోడ్ సమీపంలో గెలీలియో బాపిస్ట్ మినిస్ట్రీస్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ హాజరయ్యి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేకు ను కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో అత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారని,జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగా,దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు.ప్రపంచ వ్యాప్తం గా ఉన్న క్రైస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అని,ఆ యేసు ప్రభువు ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కూడా ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని కోరు కుంటున్నట్లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షేర్ మహమ్మద్ పేట నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

-చలసాని రమేష్ చౌదరి

విశాలాంధ్ర-పెదపారుపూడి: తెలుగు దేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు టిడిపి సీనియర్ నేత సూరపనేని వెంకట సత్యనారాయణ లు మండల ప్రజలకు ముఖ్యంగా క్రైస్తవ సోదరీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపినట్లు ఒక ప్రకటనలో బుధవారం వివరించారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్ : ఎంపీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ పండుగ అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అయన సతీమణి శిరీష కలసి పట్టణంలోని ది సాల్వేషన్ ఆర్మీ సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకొనే ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ యేసు ప్రభువును ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగా ఎంతో భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ పండుగ జరుపుకుంటారన్నారు.ఈ లోకంలోని సమస్త మానవాళి యొక్క పాపాలను కడగటానికి ప్రభువైన క్రీస్తు తన రక్తాన్ని చిందించటం చాలా గొప్ప విషయం అని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు సూచించిన శాంతి మార్గంలో నడుచుకుంటూ ప్రపంచ శాంతిని ఆకాంక్షించాలన్నారు.ప్రేమ,సద్భావన,శాంతి,క్షమాగుణం అనేవి యేసుక్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలు,లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేమ అభిమానాలతో జరుపుకుంటామన్నారు. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అన్నారు. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ శాంతి నింపాలని కోరారు.

ఎల్లలు లేని సంతోషాలను బహూకరించే ఉత్సవమే క్రిస్మస్ : ఎమ్మెల్యే

ఎల్లలు లేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్ అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పట్టణంలోని సీబీజెడ్ చర్చిలో జరిగిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పాస్టర్లు ,దైవజనులకు, ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు.అందరిపట్ల కృతజ్ఞత,ప్రేమను కలిగి ఉండటం,ప్రజలతో మీ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ అన్నారు.లోక రక్షకుడు,కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం అన్నారు. ప్రేమ,శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి చూపాలన్నారు. అనంతరం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అయన సతీమణి శిరీష కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - చీరాల : సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చి క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరాల పట్టణంలోని లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవిత ప్రయాణం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం మనమంతా మెలగాలన్నారు.ప్రేమ,కరుణ,సహనం,దయ,త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని,సర్వ మానవాళికి మేలు కలగాలని మనమంతా ప్రభువును ప్రార్థిద్దామన్నారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ రుద్రమ లక్ష్మీకాంతమ్మ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్ర కవయిత్రుల చరిత్ర గ్రంథస్తం చేసి,తెలుగు సాహిత్య చరిత్రలో డాక్టర్ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సుస్థిర స్థానం సంపాదించరని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. లక్ష్మీకాంతమ్మ జయంతి సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ సంస్కృతాంధ్ర భాషలలో దిట్టైన ఆమె మొత్తం 18 పుస్తకాలు రచించారన్నారు. ప్రచండ వక్తృత్వ ప్రావీణ్యానికి ఆమె సాహితీ రుద్రమ బిరుదును అందుకున్నారన్నారు. కేరళ ప్రభుత్వం ప్రచురించిన ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆమె రచనలకు స్థానం దక్కిందన్నారు. స్వాతంత్రోద్య మంలోనూ, ఆంధ్రోద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారన్నారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కళా ప్రపూర్ణ పురస్కారాన్ని అందుకున్నారన్నారు.ఆమె రచనలపై పరిశోధనలు చేసి పలువురు పి హెచ్ డి పట్టాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు వీరాస్వామి, రాజమోహన్ రావు,నరసింహా రావు,ఇబ్రాహీం, అశోక్, గోపి, నాగసాయి, ఆదినారాయణ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన సమితి ర్యాలీ

విశాలాంధ్ర - మార్టూరు : అంబేద్కర్ ఆశయ సాధన సమితి, కుల నిర్మూలన ఉద్యమం వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గన్నవరం రోడ్డు నుంచి ఎన్సీఐ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల నిర్మూలన ఉద్యమం నాయకులు మద్దిరాలనాగరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ బాషా మాట్లాడుతూ మనుస్మృతి రాజ్య శాసనంగా అమలైన వేళ శూద్రులపై, మహిళలపై తీవ్రమైన అణచివేత, దోపిడీ కొనసాగాయి. ప్రధానంగా నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పీడిత కులాల ప్రజల ఆహారపు అలవాట్లు, దుస్తులు, సంస్కృతి మీద ఆంక్షలు విధిస్తున్నారన్నారు. మనుస్మృతిని చాప క్రింద నీరులా అమలు చేస్తున్న ఆర్ఎస్ఎస్- బీజేపీల కాషాయ కార్పొరేటర్ ఫాసిజం విధానాలకు వ్యతిరేకంగా,అగ్రవర్ణ బ్రాహ్మణీయ భావాజాలానికి వ్యతిరేకంగా పీడిత ప్రజలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాకూటమి రాష్ట్ర కార్యదర్శి మైలా చిన్న నాగేశ్వరరావు,ఖాదర్ బాషా,మేక ఇర్మియా,విప్పర్ల సుబ్బారావు,బందు మాణిక్యరావు,పట్టేటి వెంకటస్వామి,పులగర బాలకృష్ణ,జీవరత్నం,బిల్లి కోరష్,ఏఐఆర్డబ్యూఓ రాష్ట్ర నాయకులు సుజాత,నాగలక్ష్మి,పవన్,విజయ్ బెన్నీ, చిన్నా, తస్లీమా నస్రీన్, చంద్రయ్య, జాకీల్, వలి ఖాన్,బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర, కొల్లూరు : క్రిస్మస్ పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండలపరిధిలో అత్యంత ఘనంగా జరిగాయి. బుధవారం క్రిస్మస్ పండుగను పునస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొల్లూరులోని లూథరన్ చర్చి, తెలుగు బాప్టిస్టు చర్చి, రక్షణ సైన్యం చర్చిలతోపాటు, మండల పరిధిలోని పలు చర్చిలు, ప్రార్ధనా మందిరాలు క్రైస్తవ మతస్తులతో కిటకిటలాడాయి. క్రిస్మస్ ప్రార్ధనలలో భాగంగా పాస్టర్లు క్రీస్తు జననం గురించి వివరించి భక్తులతో ప్రత్యేక ప్రార్ధనలు చేయించారు.

సీఐగా శ్రీనివాసరావు

బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల రూరల్ నూతన సీఐగా శ్రీనివాసరావు బుధవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడు తానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే వారి సమాచారం తనకు అందించాలని కోరారు.

వాజ్‌పేయి జయంతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు భారత మాజీ ప్రధానమంత్రి, అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు చీరాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ జిల్లా ఇంఛార్జి బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదం తర్వాత జై విజ్ఞాన్ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.నేషనల్ హైవేస్, పోఖ్రాన్ అణు పరీక్షతో భారతదేశ కీర్తిని పెంచిన వ్యక్తి అన్నారు. ఆయన జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకోవడం విశిష్టమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వెంకటేశ్వర రావు, అరవపల్లి కుమార్, శంకర్ శెట్టి నాగేశ్వరరావు, నాశన మణికుమార్, జి. భవాని,వేముల వెంకటేష్, తడవర్తి చంద్రశేఖర్, మేడికొండ భరణీరావు,బిట్రా శ్రీనివాస్, బిక్కా మనోహర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.